ఓటరు నమోదులో చురుగ్గా పాల్గొనాలి

నర్సంపేట, జనవరి 25 : ఓటరు నమోదు కార్యక్రమంలో బీఆర్‌ఎస్ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమానికి ఇన్‌చార్జీలను ప్రకటించారు. నర్సంపేట మున్సిపాలిటీకి గోనె యువరాజు, దుష్యంత్‌రెడ్డి, నర్సంపేట రూరల్‌కు మోటూరి రవి, పిన్నింటి దేవేందర్‌రెడ్డి, నల్లబెల్లికి నూటెంకి సూరయ్య, బొట్ల పవన్, దుగ్గొండికి శానబోయిన రాజ్‌కుమార్, యాదగిరి సుధాకర్, నెకొండకు కొమ్ము రమేశ్‌యాదవ్, జాటోత్ రమేశ్, ఖానాపురానికి ఎస్‌కే మస్తాన్, వేల్పుల లింగయ్య, చెన్నరావుపేట మండలానికి బాల్నె వెంకన్న, కంది కృష్ణచైతన్యను నియమించారు.

పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఖిలావరంగల్, జనవరి 25: ప్రతి గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ పీ ప్రావీణ్య కోరారు. కలెక్టరేట్‌లో ఓటరు జాబితా తయారీపై సంబంధిత అధికారులతోపాటు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె గురువారం సమీక్షించారు. గతంలో ఓటు హక్కు ఉన్న వారు కూడా మళ్లీ నమోదు చేసుకోవాలన్నారు. వరంగల్ జిల్లాకు సంబంధించి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా ఆర్డీవో వాసుచంద్రను నియమించినట్లు వివరించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

- వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య
- ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

వరంగల్‌చౌరస్తా, జనవరి 25 : ప్రజాస్వామ్యంలో ఓటు ఓ వజ్రాయుధమని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో మున్సిపల్ ప్రధాన కార్యాలయం వద్ద కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆధ్వర్యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఐఎంఏ భవనం వరకు సాగింది. అనంతరం ఐఎంఏ హాల్‌లో ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రజలు తమకు నచ్చిన నాయకులను ఎన్నుకోవడం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అన్నారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం కేంద్ర ఎన్నికల అధికారి రాజీవ్‌కుమార్ అందించిన సందేశాన్ని ఓటర్లకు వినిపించి సీనియర్ ఓటర్లను సత్కరించి, యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేశారు. వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులతో ఎంజీఎం కూడలిలో మానవహారం చేపట్టి ఓటు విలువ తెలియజేస్తూ విభిన్న నృత్యాలతో ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, డీఈవో వాసంతి, పరిశ్రమల శాఖ జీఎం నర్సింహమూర్తి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సంజీవరావు, మాధవరావు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

హనుమకొండ సబర్బన్ : ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటీ వరుణ్‌రెడ్డి సూచించారు. గురువారం నక్కలగుట్టలోని విద్యుత్ భవన్‌లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. డైరెక్టర్లు బీ వెంకటేశ్వరరావు, పీ గణపతి, పీ సంధ్యారాణి, పీ మోహన్‌రెడ్డి, పీ తిరుపతిరెడ్డి, బీ జనార్దన్ పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన

ఖానాపురం/నల్లబెల్లి/నెక్కొండ/పరకాల : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ శేషాచారి సమక్షంలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. నల్లబెల్లిలో దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి భట్టు సాంబయ్య సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. నెక్కొండకు చెందిన సీనియర్ ఓటర్లు బదావత్ నాగయ్య, కక్కెర్ల పెద్ద కొమురయ్యను తహసీల్దార్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే, గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలిలో మానవహారం చేపట్టారు. పరకాలలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు రవికుమార్, ఓదెలు, అరుణ, ఇందిరాదేవి, రాజయ్య, కుమారస్వామి, అనిల్‌కుమార్, సుస్మిత, రాజశ్రీ, స్వప్న, దుప్పటి సంజయ్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరంగల్ చౌరస్తా : ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య ఇతర అధికారులు

హనుమకొండ సబర్బన్ : ఎన్పీడీసీఎల్ ఆఫీస్‌లో..

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

సుబేదారి : పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర వేడుకల ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీపీ, కలెక్టర్

సుబేదారి/ఖిలావరంగల్, జనవరి 26 : హనుమకొండలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను గురువారం సీపీ అంబర్ కిశోర్ ఝా, కలెక్టర్ సిక్తాపట్నాయక్ పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, మహేందర్‌జీ, పోలీసు అధికారులు పాల్గొన్నారు. అలాగే, ఖిలావరంగల్‌లోని ఖుష్ మహల్ ప్రాంగణంలో నేడు నిర్వహించనున్న గణతంత్ర వేడుకులకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం ఉదయం 9 గంటలకు కలెక్టర్ ప్రావీణ్య జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను గురువారం అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. కలెక్టరేట్‌ను విద్యుద్దీపాలతో అలంకరించారు.

ఖిలావరంగల్ : ఖుష్‌మహల్ ప్రాంగణంలో విద్యుద్దీపాలతో ముస్తాబు చేసిన అధికారులు

మహిళా సంఘాలకు రుణం పెంపు : డీఆర్డీఏ డీపీఎం

శాయంపేట, జనవరి 25 : మహిళా సంఘాలకు ఇచ్చే రుణాలను రూ.20 లక్షల వరకు పెంచినట్లు డీఆర్డీఏ డీపీఎం దాసు తెలిపారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో గురువారం శాయంపేట, పత్తిపాక గ్రామాలకు చెందిన 280 మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం శ్రీధర్‌రెడ్డి, బ్యాంకు మేనేజర్ చక్రధర్, ఫీల్డ్ ఆఫీసర్ శ్యామ్, వీవోఏలు పాల్గొన్నారు.

వృద్ధురాలి మృతిపై బంధువుల ఆందోళన

వరంగల్, జనవరి 25 : నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి చెందిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. సీపీఎం ఆధ్వర్యంలో మృతురాలి బంధువులు దవాఖాన ఎదుట ఆందోళనకు దిగారు. బాధితుల వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మద్దిరాల గ్రామానికి చెందిన రాంపాక భద్రమ్మ ఇంట్లో జారిపడి తుంటి విరిగింది. నగరంలోని బాలాజీ దవాఖానలో చికిత్స కోసం ఈ నెల 20న చేరింది. ఆమెకు ఆపరేషన్ చేశారు. అయితే, మోతాదుకు మించి మత్తు ఇంజక్షన్ ఇవ్వడంతో వృద్ధురాలు కోమాలోకి వెళ్లినట్లు బంధువులు ఆరోపించారు. మూడు రోజుల పాటు కోమాలో ఉన్న భద్రమ్మ శుక్రవారం మృతిచెందింది. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే మృతి చెందినట్లు బంధువులు ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. పోలీసులు సర్ది చెప్పి శాంతింపజేశారు. నిరసనలో సీపీఎం నాయకులు సింగారపు బాబు, సాంబమూర్తి, ప్రశాంత్, చరణ్, నవీన్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-1 Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి SUNKARI KUMAR, S/O. SUNKARI KOMURAIAH, గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకొన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

Open Plot No. 19/B, admeasuring 97.00 Sq.Yards equivalent to 81.10 Sq.Mtrs., Out of Sy.No. 5/B, 6/A, 6/B & 7/B, situated at Rangashaipet Village, Khila Warangal Mandal, Warangal City & (Urban) District, within the limits of Greater Warangal Municipal Corporation, Revenue and Registration District Warangal (Urban) and it is in the territorial Jurisdiction of the Sub-Registrar Office, Warangal (Fort) and bounded by: Boundaries: East: 30 feet wide Road, West: Open plot No. 13/B, North: Open Land of S.Ramaswamy & Others, South: Open Plot No. 19/A of Chary.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-I Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి గారి నమీన @ అక్షర, తండ్రి: సదయ్య గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకొన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

వరంగల్ జిల్లా రిజిస్ట్రారు, నర్సంపేట సబ్ రిజిస్ట్రారు గారి పరిధిలోని జిల్లా పరిషత్: వరంగల్, మండల పరిషత్: దుగ్గొండి, గ్రామ పంచాయితీ: మందపల్లి, రెవెన్యూ గ్రామం: మందపల్లి, మందపల్లి గ్రామంలోని జి.పి.వార్డు నెం. 4 లో, సర్వే నెం. 213 లో, ఇ.నెం. 4-150/1 గల ఇంటికి సంబంధించిన ఇంటి ప్లాటు ఈ దస్తావేజు ప్రకారం ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం: 150.00 చ.గ.లు = 125.41 చ.మీ.లు. సదరు ఆస్తి యొక్క హద్దులు: ఉత్తరం: 100 ఫీట్ల వెడల్పు పి.డబ్ల్యు.డి (ఆర్ &బి) రోడ్ టు వరంగల్, దక్షిణం: సి.హెచ్. సూరమ్మ గారి ఇల్లు, తూర్పు: సి.హెచ్. లింగమూర్తి గారి ప్లాటు, పడమర: సి.హెచ్. మొగిళి గారి ప్లాటు.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, WARANGAL-2 Branch. I issue the following notice to general public. My client intends to grant loan to THANGELLAPELLY KANAKA LAXMI, S/O. VISHWANATH, Resident of Old Beat Bazar, Warangal. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

(Description of the immoveable Property)

All the House with open place bearing GWMC No. 8-1-113, with its Old No. 8-1-95 and with its pre Old No. 8/185/186 admeasuring 74.60 Sq.Yards or 61.86 Sq.Mtrs., situated at Mahendra Veedhi, Warangal, which is within the limits of Greater Warangal Municipal Corporation and within the registration District Warangal and within the territorial jurisdiction of Joint Sub-Registrar, Warangal RO and Bounded by: East: House of J.Kailasam, West: House of K.Bhoga Soma Lingam, North: Municipal Lane 8'-0", South: House of K.Yellaiah.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal.Cell: 9849365117

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

HOUSE FOR SALE

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ :1 - సింగిల్ బెడ్ రూం & 1- డబుల్ బెడ్‌రూం, 1st ఫ్లోర్ 2-పోర్షన్స్, డబుల్‌బెడ్ రూమ్, పెంట్‌హౌస్ 1 - డబుల్ బెడ్‌రూం, పార్కింగ్ సౌకర్యం, గ్రౌండ్‌ఫ్లోర్ 1 కార్ & 3 బైక్స్, సెల్ : 9704643450/9652979107
KMM-10571

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ విత్ పార్కింగ్, 3- కార్స్ పార్కింగ్ & 10 బైక్స్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ 2 డబుల్ బెడ్ రూమ్స్, 1st ఫ్లోర్ - 3 డబుల్ బెడ్‌రూమ్స్, IInd ఫ్లోర్ -3 డబుల్ బెడ్‌రూమ్స్ సెల్ : 9704643450/9652979107
KMM-10570

PLOTS FOR SALE

★అతి తక్కువ ధరలో ప్లాట్లు.. 121 చ.గజాల ప్లాటు రూ. 2,40,000/- యాదగిరి గుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు) స్పాట్ రిజి॥-100% వాస్తు, ఫెన్సింగ్, గేటు, సెక్యూరిటి కలదు. సెల్: 9030769178
NTW-323116

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

రైలు ఢీకొని కీ మ్యాన్ మృతి

రాజు (ఫైల్)

గీసుగొండ, జనవరి 25: రైలు ప్రమాదంలో కీ మ్యాన్ మృతి చెందిన ఘటన మండలంలోని వంచనగిరి శివారులో జరిగింది. తోటి ఉద్యోగులు, రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగెం మండలం ఎల్లూరురంగంపేట గ్రామానికి చెందిన వల్లపు రాజు వరంగల్ రైల్వే ఇంజినీర్ విభాగంలో కీ మ్యాన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. రాజు రైల్వే 3బీడీ లైన్ చెకింగ్ చేస్తుండగా వరంగల్ వైపు నుంచి వస్తున్న పుష్‌పుల్ రైలు పొగమంచులో రాజుకు కనిపించలేదు. వెనుక నుంచి రైలు ఢీకొట్టటంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య కవిత ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు రైల్వే ఎస్సై ఐలయ్య తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

భద్రు (ఫైల్)

సంగెం, జనవరి 25: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని నల్లబెల్లి గ్రామ శివారులోని తూర్పుతండాలో జరిగింది. ఎస్సై భరత్ తెలిపిన వివరాల ప్రకారం.. మూడు భద్రు (46) ఈనెల 24న మద్యం తాగివ భార్యతో గొడవ పడి కొట్టాడు. దీంతో భార్య పుట్టింటికి వెళ్లింది. గురువారం తెల్లవారు జామున ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన గ్రామస్తులు 108లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై భరత్ తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలున్నారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

భద్రు (ఫైల్)

చెన్నారావుపేట, జనవరి 25: మనస్తాపంతో మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన జల్లిలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. 24 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన జరుపుల ప్రవీణ్ వివాహం స్వరూపతో జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రవీణ్ మద్యానికి బానిసై నిత్యం భార్యను వేధిస్తున్నాడు. మనస్తాపం చెందిన ఆమె బుధవారం క్రిమిసంహారక మందు తాగింది. వెంటనే స్థానికులు స్వరూపను నర్సంపేటలోని ప్రభుత్వ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

బైక్ ఢీకొని వృద్ధురాలికి గాయాలు

ఆత్మకూరు, జనవరి 25 : మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం రాత్రి గుర్తు తెలియని వృద్ధురాలిని బైక్ ఢీ కొట్టడంతో తీవ్రగాయాలైనట్లు స్థానికులు తెలిపారు. నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లె గ్రామానికి చెందిన మండేటి మాధవరెడ్డి గురువారం హనుమకొండ నుంచి ఇంటికి వెళ్తుండగా ఆత్మకూరు శివారులో నడుచుకుంటు వెళ్తున్న వృద్ధురాలిని వెనుక నుంచి ఢీకొట్టాడు. స్థానికుల సమాచారంతో సీఐ రవిరాజు, ఎస్సై ప్రసాద్ ఘటన స్థలానికి చేరుకుని బాధితురాలిని దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సమస్యలపై పోరాడుతాం

- బీఆర్‌ఎస్ శ్రేణులను కాపాడుకుంటాం
- బీఆర్‌ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేశ్

న్యూశాయంపేట : సమావేశంలో మాట్లాడుతున్న అరూరి రమేశ్

న్యూశాయంపేట, జనవరి 25 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పాలన సాగించిందని, ప్రజా సమస్యలపై పోరాడతామని మాజీ ఎమ్మెల్యే, పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్ అన్నారు. హంటర్‌రోడ్డులోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో 44, 45వ డివిజన్ల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ శ్రేణులు ఎవరూ అధైర్యపడొద్దన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను కాపాడుకుంటామని తెలిపారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేద్దామన్నారు. కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నాగేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్లు వనం రెడ్డి, జైపాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, నాయకులు రామచంద్రారెడ్డి, భద్రన్న, రజినీకర్‌రెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ఐనవోలు : మండలంలోని రెడ్డిపాలెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మర్రిరెడ్డి, రాంనగర్‌కు చెందిన ఆకులపల్లి మధుకర్, పంథిని గ్రామంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పేరాల రత్నాకర్ మృతి చెందగా, గురువారం బాధిత కుటుంబాలను వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పరామర్శించారు.

అభివృద్ధిని చేసి చూపించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం

జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శంకర్

దామెర, జనవరి 25 : మండలంలోని సీతారాంపురంలో సర్పంచ్ తుత్తురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూ.20లక్షల నిధులతో నిర్మించిన జీపీ భవనాన్ని ఎంపీపీ కాగితాల శంకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపించిందన్నారు. ప్రజల కోరిక మేరకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో పంచాయతీ భవనాన్ని సకాలంలో నిర్మించామన్నారు. సర్పంచ్ టీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ రామకృష్ణ, కృపాకర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దాడి మల్లయ్య, గరిగె కృష్ణమూర్తి, కమలాకర్, ఉప సర్పంచ్ కావటి రవి, శ్రీవెన్నెల పాల్గొన్నారు.

మహిళపై ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ దాడి

అట్రాసిటీ కేసు నమోదు

గీసుగొండ/వరంగల్ చౌరస్తా, జనవరి 25: ఎక్సైజ్ విభాగంలో పనిచేస్తున్న టాస్క్‌ఫోర్స్ సీఐ రమేశ్‌చంద్రతో పాటు మరో నలుగురిపై గురువారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు గీసుగొండ సీఐ రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 16వ డివిజన్ జాన్‌పాకకు చెందిన తేజావత్ బుజ్జి జాన్‌పాక స్టేజీ నుంచి ఇంటికి వెళ్తున్నది. అదే సమయంలో ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ సీఐ రమేశ్ చంద్ర ఆమెను ఆపి గుడుంబా అమ్ముతున్నావని కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా కొట్టాడు. తనకు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 9573186318 ఫోన్ నెంబర్ ఇచ్చి వెళ్లాడు. ఈ ఘటనపై ఈ నెల 19న పీఎస్‌లో బుజ్జి ఇచ్చిన ఫిర్యాదుతో సీఐ రమేశ్ చంద్రతో పాటు అతడితో ఉన్న మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కాగా, అంతకుముందు మహిళపై దాడి చేసిన సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నగరంలోని చింతల్ ఫ్లై ఓవర్ సెంటర్‌లో గోర్ సేనా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు.

ఉపాధ్యాయురాలి సస్పెన్షన్

కమలాపూర్, జనవరి 25: మండలంలోని భీంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయురాలు విజయను సస్పెండ్ చేస్తూ డీఈవో అబ్దుల్‌హై ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈవో రాంకిషన్‌రాజు గురువారం తెలిపారు. విజయ పాఠశాలకు ఆలస్యంగా రావడం, విద్యార్థులు, ఎస్ఎంసీ చైర్మన్‌ను అసభ్య పదజాలంతో దూషించడంపై ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తూ దూషించడం విచారణలో రుజువు కావడంతో ఆమెను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.

బస్సును ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు

సుబేదారి, జనవరి 25 : ఆర్టీసీ అద్దె బస్సు అద్దాలు ధ్వంసం చేసిన వ్యక్తిపై సుబేదారి పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. హనుమకొండ డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్ అద్దాలను హనుమకొండ గోకుల్‌నగర్‌కు చెందిన చల్లా మహేశ్ ధ్వంసం చేశాడు. బస్ ఓనర్ రాపెల్లి జయలక్ష్మి ఫిర్యాదు మేరకు మహేశ్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రాజ్‌భవన్‌లో తేనీటి విందుకు ఆహ్వానం

పర్వతగిరి, జనవరి 25 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు పర్వతగిరి ఎంపీడీవో చక్రాల సంతోష్‌కుమార్, మంక్యాతండా సర్పంచ్ నేతావత్ ఈర్యానాయక్‌కు ఆహ్వానం అందింది. గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టి అమృత్ సరోవర్ అనే నీటి కుంటను నిర్మించిన నేపథ్యంలో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయంతోపాటు మూగజీవాలకు నీటి సౌకర్యం కలిగింది. ఇందులో ప్రధాన భూమిక పోషించిన సర్పంచ్, ఎంపీడీవోను తేనీటి విందుకు గవర్నర్ ఆహ్వానించారు.

'మంత్రి వెంకట్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి'

నర్సంపేటరూరల్, జనవరి 25: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో వేయకపోగా అడిగిన వారిని చెప్పలతో కొట్టాలని మాట్లాడడం అన్నదాతలను అవమానించడమే అన్నారు.

రేపటి నుంచి అన్నారం ఉర్సు

పర్వతగిరి, జనవరి 25: అన్నారం షరీఫ్ దర్గాలో శనివారం నుంచి ఉర్సు నిర్వహించనున్నారు. శనివారం రాత్రి 10 గంటలకు యాకూబ్ షావలి బాబాకు గంధం సమర్పణ ఉండనుంది. 28న దీపారాధన, అన్నదానం, 29న ఉత్సవాల ముగింపు కార్యక్రమం ఉంటుంది. గురువారం పర్వతగిరి సీఐ శ్రీనివాస్ ఎస్సై వీరభద్రరావు, సిబ్బందితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.

'అక్రమ నిర్మాణాలు తొలగించాలి'

ఖిలావరంగల్, జనవరి 25: రంగశాయిపేటలో బీఆర్‌ఎస్‌కు కేటాయించిన ఎకరం స్థలంలో కొంత మంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని బీఆర్‌ఎస్ నాయకుడు కొంతం మోహన్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలను తొలగించి, పార్టీ కోసం కేటాయించిన స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఎస్సార్‌లో కొనసాగుతున్న వేడుకలు

హసన్‌పర్తి, జనవరి 25 : అనంతసాగర్‌లోని ఎస్సార్ యూనివర్సిటీలో స్పార్క్‌రిల్ 24 వేడుకలు రెండో రోజు గురువారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు ట్రెజర్‌హంట్, రాంప్‌వాక్, లైవ్ బ్యాండ్, నృత్యం, ప్రదర్శన, వంటల పోటీలు నిర్వహించారు. విజేతలకు వీసీ దీపక్‌గార్గ్, రిజిస్ట్రార్ అర్చనారెడ్డి బహుమతులు అందజేశారు. రాజేశ్వర్‌రావు, సుధాకర్, వినూత్న, శ్రీకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కాజీపేట, జనవరి 25: కాజీపేటలో గురువారం ఓ ఇంటిలో పేకాడుతున్న ఏడుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ. 23,240, స్కూటీ, ప్లే కార్డులను స్వాధీన చేసుకున్నట్లు ఏసీపీ మధుసూదన్ తెలిపారు.

మేడారం జాతర ఏర్పాట్లు వేగవంతం చేయాలి

మాట్లాడుతున్న ఈడీ రఘునాథరావు

హనుమకొండ చౌరస్తా, జనవరి 25: మేడారం జాతర ఏర్పాట్లు వేగవంతం చేయాలని కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రఘునాథరావు అన్నారు. జాతర సందర్భంగా వరంగల్ రీజియన్ డిపో మేనేజర్లతో వరంగల్ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రవాణా సౌకర్యాన్ని కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎం శ్రీలత, వరంగల్ ట్రైనింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ అర్పిత, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు భానుకిరణ్, మాధవరావు, అకౌంట్స్ ఆఫీసర్ ఆర్ లావణ్య, డీఎంలు, ట్రాఫిక్ మెకానిక్‌లు, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

చాక్‌పీస్‌పై సిత్రాలు!

చెన్నారావుపేట, జనవరి 25: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని సిద్దార్థ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న టీచర్ సంధ్య చాక్‌పీస్‌పై రిపబ్లిక్ డే ఉత్సవాలను చిత్రీకరించి దేశభక్తిని చాటింది. 75వ రిపబ్లిక్ డే వేడుకలకు స్వాగతం పలుకుతూ వీర జవాన్, తివర్ణ పతాకం, పావురం చిత్రాలను చెక్కారు.

'సాఫ్టెక్' ఉచిత కంప్యూటర్ శిక్షణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 25: గణతంత్ర దినోత్సవం సందర్భంగా రూ.5 వేల విలువ కలిగిన కోర్సును సాఫ్టెక్ కంప్యూటర్స్ ద్వారా 200 మంది పేద విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ దండె మధుమిత తెలిపారు. 34 సంవత్సరాలుగా వస్తున్న ఈ ఆనవాయితీకి కొనసాగింపుగా ఇస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు హనుమకొండ కిషన్‌పుర మూడోఅంతస్తులోని సాఫ్టెక్ కంప్యూటర్స్, అదాలత్‌లోని జీఎంబీ కాంప్లెక్స్‌లో లేదా 92468 99300, 92468 99302, 9246899319 నంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.

వీర్‌గాథా 3.0 విన్నర్ కీర్తిప్రసన్న

మెడల్స్‌తో కీర్తిప్రసన్న

గిర్మాజీపేట, జనవరి 25: వీర్‌గాథా 3.0 కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వంద మంది ఎంపిక కాగా, తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన నలుగురిలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన కీర్తిప్రసన్న జాతీయ స్థాయి విజేతగా నిలిచినట్లు డీఈవో డీ వాసంతి తెలిపారు. ఈ మేరకు గురువారం న్యూఢిల్లీలో కీర్తిప్రసన్నను కేంద్ర రక్షణాశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్,విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ అవార్డు, రూ.10 వేల నగదుతో సత్కరించి అభినందించారు. బాలిక శుక్రవారం ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో అతిథిగా పాల్గొననుంది. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ తెలంగాణ నుంచి ఎంపికైన నలుగురిలో కీర్తిప్రసన్న ఒక్కరే ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమ నిర్వహణకు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరించిన డాక్టర్ కట్ల శ్రీనివాస్‌ను డీఈవో అభినందించారు.

వసుంధర జ్యువెల్లర్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రదర్శనను ప్రారంభిస్తున్న అతిథులు

హనుమకొండ చౌరస్తా, జనవరి 25 : హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని బంగారు, డైమండ్ నగల వ్యాపార సంస్థ వసుంధర జ్యువెల్లర్స్ ఆధ్వర్యంలో హనుమకొండలోని అశోకా హోటల్‌లో ఎగ్జిబిషన్ ప్రారంభించినట్లు సంస్థ ఏజీఎం జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ ప్రదర్శన రెండు రోజులు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. హనుమకొండ, వరంగల్ పట్టణంలో ఎన్నో ఏళ్ల నుంచి బంగారు, డైమండ్ ఆభరణాలు విక్రయిస్తూ కస్టమర్ల విశ్వాసం పొందినట్లు తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది మహేందర్, ఖాజా పాల్గొన్నారు.

ఢిల్లీ పరేడ్‌కు బాలజోహార్

హనుమకొండ చౌరస్తా, జనవరి 25: గణతంత్ర దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ ఎర్రకోటలో జరిగే పరేడ్‌కు ఎల్బీ కాలేజీకి చెందిన ఎన్‌సీసీ కెడెట్ ఇంటర్ ఎంపీసీ సెకండియర్ డీ విద్యార్థి బాలజోహార్ హాజరు కానున్నట్లు ప్రిన్సిపాల్ అరుణ తెలిపారు. విద్యార్థిని ప్రిన్సిపాల్, కాలేజీ చైర్మన్ నిరంజన్, సెక్రెటరీ ఈ రాజేందర్ కుమార్, అధ్యాపకులు అభినందించారు.

ఇండియన్ పోలీస్ మెడల్‌కు నరేశ్ రెడ్డి ఎంపిక

కమలాపూర్, జనవరి 25 : మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన పింగిళి నరేశ్‌రెడ్డి మల్కాజ్‌గిరి అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయనకు ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డు వరించింది. నరేశ్‌రెడ్డికి గతంలో పలు అవార్డులు అందుకున్నారు. నరేశ్‌రెడ్డి ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రావిటీ వాల్ పెయింటింగ్‌లో విద్యార్థుల ప్రతిభ

హసన్‌పర్తి, జనవరి 25: ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లాస్థాయిలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆధ్వర్యంలో ఇటీవల ఓటు ప్రాధాన్యంపై పలు పోటీలు నిర్వహించారు. ఇందులో భీమారంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినులు గ్రావిటీ వాల్ పెయింటింగ్‌లో పాల్గొని ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, రాధికాగుప్తా గురువారం విద్యార్థినులు మహతీశ్రీ, శ్రీజ, సౌందర్య, సుస్మితకు ప్రశంసాపత్రాలతోపాటు రూ. 10 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హేమలత, గైడ్ టీచర్ నీలిమ పాల్గొన్నారు.

'కొత్తకొండ'ఆదాయం రూ. 27.22 లక్షలు

భీమదేవరపల్లి, జనవరి 25 : కొత్తకొండ వీరభద్రస్వామి జాతర హుండీ ఆదాయం రూ. 27.22లక్షలు వచ్చినట్లు ఈవో కిషన్‌రావు తెలిపారు. గురువారం ఆలయంలో హుండీలు తెరిచి కానుకలు లెక్కించారు. సర్పంచ్ దూడల ప్రమీల, ఎంపీటీసీ రాజమణి, ప్రత్యేక అధికారి సంజీవరెడ్డి, ఎంపీడీవో భాస్కర్, పూజారులు రాజయ్య, రాంబాబు, వీరభద్రయ్య, శరత్ చంద్ర, రమేశ్, శ్రీకాంత్, శివకుమార్, సిబ్బంది రామకృష్ణారావు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ

ఎల్కతుర్తి, జనవరి 25 : ఎల్కతుర్తి గ్రామ పంచాయతీ రికార్డులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధికాగుప్తా గురువారం తనిఖీ చేశారు. మొదట మండల కేంద్రంలోని మాడల్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులు, ప్రిన్సిపాల్‌తో మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ మేకల స్వప్న, ఎంపీడీవో తూర్పాటి సునీత, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, ఎంపీవో రవి, ప్రిన్సిపాల్ బయ్య సునీత పాల్గొన్నారు.